batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

24 అక్టోబర్ 2026
శనివారం

తాజా వార్తల సద్దిమూట

## ఫేక్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను అడ్డుకుంటాం

### గ్రేటర్‌లోని మూడు కార్పొరేషన్లలో టీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

ఫేక్ అగ్రిమెంట్లు, ఫేక్ పెట్టుబడులతో నిర్వహిస్తున్న ఫేక్ గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్ అడ్డుకుంటామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.

– హైదరాబాద్, బతుకమ్మ

2 లో



## విద్యుత్ సరఫరాకు

- 33కేవీ ఇంటర్ లింక్ లైన్లు, ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లు
- ప్రతి సబ్ స్టేషన్‌కు రెండు పవర్ ట్రాన్స్ఫార్మర్లు

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం

నిజామాబాద్ సర్కిల్ ఎస్ఈ రాజేశ్వర్ రావు



2 లో

**వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పలు కీలక చర్యలు చేపడుతున్నట్లు నిజామాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.వి. రాజేశ్వర్ రావు తెలిపారు. ఇందులో భాగంగా 33 కేవీ ఇంటర్ లింక్ లైన్ల ఏర్పాటు, 33 కేవీ, 11 కేవీ విద్యుత్ లైన్లలో ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్ల వినియోగం, ప్రతి సబ్ స్టేషన్లో రెండు పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.**

### ఇంటర్ లింక్ లైన్లతో ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా

ప్రకృతి వైపరీత్యాలు, నిర్వహణ పనులు, సాంకేతిక సమస్యలు లేదా ఇతర కారణాల వల్ల ఒక విద్యుత్ లైన్లో లేదా సబ్ స్టేషన్‌లో సరఫరా నిలిచిపోయినప్పుడు వినియోగదారులకు వీలైనంత త్వరగా ప్రత్యామ్నాయ మార్గంలో విద్యుత్ అందించేందుకు 33 కేవీ ఇంటర్లింక్ లైన్లు ఎంతగానో దోహద పడతాయన్నారు. ఇప్పటివరకు 126 సబ్ స్టేషన్ లను ఒక 33/11 కేవీ సబ్ స్టేషన్ నుంచి మరో 33/11 కేవీ సబ్ స్టేషన్, 132/33 కేవీ సబ్ స్టేషన్ తో అనుసంధానం చేయడం జరిగిందని చెప్పారు. ఒక మార్గంలో సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పుడు అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ మార్గం ద్వారా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించవచ్చని తెలిపారు.

### ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లతో లోపాలను వేగంగా గుర్తింపు

విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు కారణమయ్యే లోపాలను త్వరగా గుర్తించి, సరఫరా పునరుద్ధరణ సమయాన్ని తగ్గించేందుకు 11 కేవీ లైన్లలో 36 ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు.

– ఇందూర్, బతుకమ్మ

## అక్రమ సర్ ను రద్దు చేయాలి

### ఎస్ కెఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

2 లో

అక్రమ సార్ ను రద్దు చేయాలని, జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని,తొలగించబడిన ఓటర్లకు యధాతరంగా ఉంచాలని దేశవ్యాప్తంగా ఎస్ కెఎం ఇచ్చిన దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ధర్నా చౌక్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ



## పుష్కరాల పనులు వేగవంతంగా చేపట్టాలి

### ప్రత్యేక అధికారి హనుమంత రావు కలెక్టర్‌తో కలిసి కందకుర్తి పుష్కర ఘాట్ సందర్శన

గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలని ప్రత్యేక అధికారి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు సూచించారు.

– నవీపేట్, బతుకమ్మ



2 లో





2 లో

### తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌పై

## మహారాష్ట్రతో చర్చలకు సిద్ధం

సీఎం రేవంత్ రెడ్డి

తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో త్వరలో జరిగే చర్చలకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 23 తర్వాత చర్చలకు ఆహ్వానిస్తానని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఇటీవల సూచనప్రాయంగా తెలియజేశారని చెప్పారు. నీటి పారుదల ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, ఎంపీ వేం నరేందర్ రెడ్డితో పాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌తో పాటు డిండి, అచ్చంపేట ఎత్తిపోతల ప్రాజెక్టులపై పీటముడిగా ఉన్న అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మిస్తే ఎంత నీటిని తెచ్చుకోవచ్చని, 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే ఎల్లంపల్లి వరకు ఎంత నీటిని తరలించవచ్చనే వివరాలను నీటి పారుదల శాఖ ఇంజనీర్లు సమావేశంలో వివరించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంతో మహారాష్ట్ర పరిధిలో ఎక్కడ కూడా గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం లేదని వివరించారు.152 మీటర్ల ఎత్తున నిర్మిస్తే దాదాపు 2300 ఎకరాల భూములు ముంపునకు గురవుతాయని, 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే వెయ్యి ఎకరాల లోపే ముంపు ప్రభావం ఉంటుందని తెలిపారు.

– హైదరాబాద్, బతుకమ్మ

# తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌పై మహారాష్ట్రతో చర్చలకు సిద్ధం

మహారాష్ట్రలో ముంపు ప్రభావాన్ని అంచనా వేసి, సాధ్యమైనంత ఎక్కువ నీటిని తెచ్చుకునేందుకు వీలుగా ఈ బ్యారేజీ నిర్మించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అటవీ, గిరిజన ప్రాంతం, అందులో అత్యంత వెనుకబడిన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. అదే లక్ష్యాన్ని సాధించే సంకల్పంతో మహారాష్ట్ర ప్రభుత్వంతో సానుకూల చర్చలు, సంప్రదింపులు జరగాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. జల్, జంగిల్, జమీన్ నినాదంతో ఏళ్ల తరబడి పోరాడిన అటవీ ప్రాంతవాసులందరికీ ఈ ప్రాజెక్టు ద్వారా మేలు జరగాలని అన్నారు. అందుకే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యారేజీ ఎత్తుపై స్పష్టత వచ్చిన తర్వాత, తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు నీటిని తెచ్చే ప్రాజెక్టు రూట్ డిజైన్లు, భూసేకరణపై దృష్టి సారించాలని ఇరిగేషన్ ఇంజనీర్లను ఆదేశించారు. గతంలోనే 148 మీటర్ల ఎత్తుకు మహారాష్ట్ర అంగీకరించిందని, అంత తక్కువ ఎత్తున బ్యారేజీ నిర్మిస్తే ఆశించినంత నీటిని తెచ్చుకునే వీల్లేదని అన్నారు. అందుకే 152 మీటర్ల ఎత్తున బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు అవసరమైన సాంకేతిక నివేదికలు, నీటి లభ్యత, ముంపు విస్తీర్ణం, ఇతర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఇటీవల ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల వివరాలు, అక్కడ చర్చించిన అంశాలు, వాళ్లు కోరిన నివేదికలన్నీ వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మహారాష్ట్రతో చర్చల సందర్భంగా తెలంగాణ నీటి అవసరాలను తెలియజేసి, మన వాదనను సమర్థంగా వినిపించాలని మంత్రులకు సూచించారు. డిండి ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీల నీరు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ రెండు ప్రాజెక్టులకు అవసరమయ్యే 0.6 టీఎంసీల నీటిని శ్రీశైలం నుంచి అదనంగా సమకూర్చుకునే ఏర్పాట్లు చేయాలని చెప్పారు. శ్రీశైలం, నార్లాపూర్ నుంచి ఏదుల రిజర్వాయర్ వరకు ఈ అదనపు నీటిని లిఫ్ట్ చేసుకునేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్కడెక్కడ పంపులు, పంప్‌హౌస్‌లు ఏర్పాటు చేయాలి, ప్రస్తుతం ఉన్న కాల్వలు, సొరంగాల సామర్థ్యం సరిపోతుందా, లేదా ఎక్కడైనా కాల్వల సామర్థ్యాన్ని పెంచాల్సి ఉంటుందా అనే అంశాలపై నీటి పారుదల విభాగం వెంటనే అధ్యయనం చేసి, అందుకు వీలైన డిజైన్లు తయారు చేసుకోవాలని ఆదేశించారు. దీంతో పాలమూరు ప్రాజెక్టు నీటి అవసరాలకు ఎలాంటి కోత పడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాలమూరు నీటి కేటాయింపులకు ఆటంకం లేకుండా ఏదుల నుంచి డిండి, అచ్చంపేట ప్రాజెక్టులకు నీటిని అందించేలా ఈ పనులు చేపట్టాలని ఆదేశించారు. డిండికి నార్లాపూర్ నుంచి లేదా ఏదుల.. ఎక్కడి నుంచి నీటిని తీసుకోవాలనే విషయంలో మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల ప్రతినిధుల అభ్యంతరాలు, విజ్ఞప్తులపై సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా నార్లాపూర్ నుంచి నీటిని తరలిస్తే ఎంత ఖర్చవుతుంది, ఏదుల నుంచి నీటిని తీసుకుంటే ఎంత అంచనా వ్యయం అవుతుందనే వివరాలను అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వాటిలోని అనుకూలతలు, ప్రతికూలతలన్నింటినీ వివరించారు. మధ్యేమార్గంగా పాలమూరు ప్రాజెక్టు నీటికి ఢోకా లేకుండా డిండి, అచ్చంపేట ఎత్తిపోతలకు నీటిని లిఫ్ట్ చేసేందుకు వీలుగా అదనపు నీటిని తెచ్చుకునే పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు మంత్రులు మద్దతు తెలిపారు.

# విద్యుత్ సరఫరాకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం

విద్యుత్ లైన్లో లోపం ఏర్పడినప్పుడు సమస్య ఎక్కడ ఉందో గుర్తించేందుకు సిబ్బంది మొత్తం లైన్ ను తనిఖీ చేయాల్సి ఉండేదని, ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్ల ద్వారా లోపం ఏర్పడిన ప్రాంతాన్ని వేగంగా గుర్తించవచ్చని చెప్పారు. దీంతో సిబ్బంది నేరుగా సమస్య ఉన్న ప్రదేశానికి చేరుకుని మరమ్మతులు చేపట్టడానికి వీలవుతుందని,ఫలితంగా తనిఖీలకు పట్టే సమయం తగ్గడంతో పాటు విద్యుత్ సరఫరాను త్వరగా పునరుద్ధరించవచ్చని తెలిపారు.రోజురోజుకూ పెరుగుతున్న లోడ్ కు అనుగుణంగా ప్రతి సబ్ స్టేషన్ లో రెండు పవర్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటి వల్ల లోడ్ భారం తగ్గి మెరుగైన విద్యుత్ సరఫరా అందించబడుతుందన్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడంతో పాటు,అంతరాయాల సమయాన్ని తగ్గించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు సంస్థ కృషి చేస్తోందని ఎస్ఈ తెలిపారు.

**ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్ల ప్రధాన ప్రయోజనాలు**

లోపాన్ని వేగంగా గుర్తించడం: విద్యుత్ లైన్లో ఫాల్ట్ ఏర్పడిన ప్రాంతాన్ని గుర్తించి,సమస్యను విశ్లేషించేందుకు సహాయపడతాయి. సమాచారాన్ని చేరవేయడం: పరికరం, వ్యవస్థకు అనుగుణంగా లోపానికి సంబంధించిన సమాచారం కంట్రోల్ సెంటర్ కు చేరుతుంది. సంబంధిత ఫీల్డ్ సిబ్బందికి ఎస్ఎంఎస్ హెచ్చరికలు అందేలా ఏర్పాటు చేయవచ్చు. ఫ్లాష్ లైట్ సూచనలు: పరికరంలో ఉన్న సూచిక ద్వారా లోపం ఉన్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో గుర్తించడం సులభమవుతుంది. పెట్రోలింగ్ సమయం ఆదా: మొత్తం లైన్ను తనిఖీ చేయాల్సిన అవసరాన్ని తగ్గించి, సమస్య ఉన్న భాగానికి నేరుగా వెళ్లేందుకు సిబ్బందికి సహాయపడతాయి. త్వరిత పునరుద్ధరణ: లోపాన్ని గుర్తించడం, మరమ్మతులు చేపట్టడం వేగవంతమై విద్యుత్ అంతరాయాల వ్యవధి గణనీయంగా తగ్గుతుంది.

# పుష్కరాల పనులు వేగవంతంగా చేపట్టాలి

శుక్రవారం ఆయన కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావు ఇతర అధికారులతో కలిసి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన నిజామాబాద్ జిల్లా కందకుర్తి పుష్కర ఘాట్ ను సందర్శించారు. దేవాదాయ, నీటిపారుదల, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. పుష్కరాల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, పుణ్య స్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. ఒక్కో శాఖ వారీగా చేపట్టిన పనుల వివరాలు సమీక్షించి, మార్పులు చేర్పులకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. ఆలయాల అభివృద్ధి, నవీకరణ, నూతన పుష్కర ఘాట్ల నిర్మాణం, ఘాట్ల మరమ్మతులు,రోడ్ల నిర్మాణం, తాగునీటి వసతి, పార్కింగ్, వీ.ఐ.పీ ఘాట్ నిర్మాణం తదితర పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. గత పుష్కరాల సమయంలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడ్డాయా అన్నది తెలుసుకుని, ప్రస్తుతం అలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పుష్కర ఘాట్లకు ఇరువైపులా ర్యాంప్ లు నిర్మించాలన్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రతా చర్యల్లో భాగంగా వాచ్ టవర్??చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలోని కందకుర్తి??యంచ తదితర గోదావరి పరీవాహక పుణ్యక్షేత్రాల వద్ద పుష్కరాలు నిర్వహించే అన్ని ప్రాంతాల్లో పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. ప్రముఖులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న కందకుర్తి పుణ్యక్షేత్రం వద్ద పుష్కరాల పనులను క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. కందకుర్తి వద్ద గోదావరిలో నీటి ప్రవాహం ఉన్నందున కొత్త పుష్కరఘాట్ నిర్మాణానికి మరికొంత సమయం పడుతుందని అన్నారు. నీటి మట్టం తగ్గిన మీదట పుష్కర ఘాట్ పనులు చేపట్టి రెండు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. మిగితా పనులను వెంటదివెంట చేపట్టి??మైల్ స్టోన్ ప్రకారం పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని??మార్చి నెలాఖరు నాటికి అన్ని పనులు పూర్తయ్యేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తున్నామని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ వెంట బోధన్ ఆర్డీఓ విజయకుమారి, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్,ఎండోమెంట్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.



# అక్రమ సర్ ను రద్దు చేయాలి

ఈ కార్యక్రమం ఎస్ కెఎం?జిల్లా కన్వీనర్ వేల్పూర్ భూమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య?ఎస్కేయం కన్వీనర్లు బి దేవారం,?వేల్పూర్ భూమయ్య, వెంకటేష్, వరదయ్యలు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలోని అక్రమ సర్ కు, ముఖ్యంగా విద్యార్థులు, యువతులు, యువతపై ఢిల్లీ పోలీసులు, న్యూఢిల్లీలోని ఆర్ఎస్ఎస్ బీజేపీ?కూటమికి చెందిన నేరపూరిత శక్తులు జరిపిన దాడులకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా పోరాటాలకు మద్దతుగా నిరసన కార్యక్రమం నిర్వహించామన్నారు. పారదర్శకత లేకుండా ఓటర్ల జాబితా నుండి తొలగించబడిన 13.41 కోట్ల మంది పౌరులందరికీ ఓటు హక్కును పునరుద్ధరించాలని. ఎంపిక ప్యానెల్‌లో క్యాబినెట్ మంత్రి స్థానంలో భారత ప్రధాన న్యాయమూర్తిని నియమించేలా ?ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం, 2023కు సవరణ చేయాలని వారన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్లకు (ఈసీఎస్) చట్టపరమైన రక్షణ కల్పించే సెక్షన్ 16ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించడానికి రైతులు, సాధారణ ప్రజలు క్రియాశీలంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో జరిగే నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట రాములు, గోవర్దన్, గోనె లక్ష్మి, ఎఐకెఎంఎస్?జిల్లా కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, సారా సురేష్, కిషన్, బన్ని, ముత్యాల నారాయణ, సాయిలు, భూమన్న, దామోదర్, శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను అడ్డుకుంటాం



గతేడాది తెచ్చామని చెప్పుకుంటున్న ఆరున్నర లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని లేదంటే డిసెంబర్ లో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్ అడ్డుకొని తీరుతామని శుక్రవారం మియాపూర్ లో జరిగిన టీఆర్ఎస్ రాజధాని రణభేరి సభలో హెచ్చరించారు. హైదరాబాద్ అభివృద్ధికి పెట్టుబడులు కావాలని తాము కోరుకుంటున్నామని కానీ అబద్దాలు, నకిలీ పెట్టుబడులతో మోసం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. మరికొన్ని రోజుల్లో బల్దియా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శుక్రవారం జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలోని పార్టీ ముఖ్య నాయకులు, క్యాడర్ తో రాజధాని రణభేరి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బల్దియా ఎన్నికలకు సంబంధించి కేడర్ కు దిశానిర్దేశం చేశారు. అనంతరం సభలో మాట్లాడుతూ గ్రేటర్ లోని మూడు కార్పొరేషన్లలో టీఆర్ఎస్ జెండా ఎగరటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మూడు కార్పొరేషన్ల పరిధిలోని 300 డివిజన్లలో పోటీ చేస్తామని ఆమె చెప్పారు. కనీసం తాగటానికి కూడా మంచి నీళ్లు ఇవ్వనోళ్లు విశ్వనగరమంటూ ప్రచారం చేసుకుంటున్నారని..వీళ్లా హైదరాబాద్ ను న్యూయార్క్, లండన్ చేసేదంటూ ఎద్దేవా చేశారు. నగరంలో సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచి నీళ్లు ఇచ్చే పరిస్థితి కూడా లేదని.. దోమలు, కుక్కలు స్వైర విహారం చేస్తుంటే పట్టించుకున్న నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి లైట్లు ఎప్పుడు వెలుగుతాయో ఎవరికీ తెలియదని, సీనియర్ సిటిజన్స్ కు భద్రత, గౌరవం లేని పరిస్థితి ఉందన్నారు. హైదరబాద్ లో చెప్పులను ఏసీ షోరూమ్ లల్లో కూరగాయలు, చేపలను రోడ్లపై పెట్టి అమ్ముతున్నారన్నారు. ప్రజారోగ్యంపై ఈ ప్రభుత్వానికి సోయి లేదని విమర్శించారు. కూరగాయలు, చేపలు అమ్మే వారికి ఏసీ బండ్లను ఇవ్వాలని కోరారు. బస్తీ దవాఖానాల్లో డాక్టర్ల సంఖ్య పెంచాలని, ప్రతి డివిజన్ లో 24 గంటలు నడిచే హాస్పిటల్ ఉండాల్సిందేనని ఆమె డిమాండ్ చేశారు.

. . . మానవత్వంతో కూడిన మార్పు రాలే

హైదరాబాద్ లో మానవత్వంతో కూడిన మార్పు రాలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 10 వేలు జీతం వచ్చే వారైనా లక్ష రూపాయలు జీతం వచ్చే వారైనా సరే ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రదర్స్ ల్యాండ్ గ్రాబింగ్ కారణంగా హైదరాబాద్ చుట్టు పక్కల పంటలు పండే భూమి కోల్పోతున్నామని చెప్పారు. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి కోసం కాకుండా అవినీతి కోసం వాడుకుంటున్నారన్నారు. హైదరాబాద్ లో చెత్త సేకరించే 50 వేల మంది ఉద్యోగులపై రేవంత్ రెడ్డి కన్నుపడిందని..వారికి నష్టం చేస్తూ రామ్ కీ సంస్థకు మేలు చేయాలని చూస్తున్నారని చెప్పారు. ఆ 50 వేల మంది కుటుంబాల పరిస్థితి ఏంటనీ ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. సముద్రం లేని హైదరాబాద్ ను నిజాంలు పెర్ల్ సిటీ గా అభివృద్ధి చేస్తే ఈ ముఖ్యమంత్రి మాత్రం ప్రజలకు కనీస సౌకర్యాలు అందించటం లేదని ధ్వజమెత్తారు. బిర్యానీ, ఇరానీ ఛాయ్, ముత్యాలకు ప్రసిద్ధి చెందిన నగరాన్ని దోమలకు నిలయంగా, కుక్కకాట్లకు కేంద్రంగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

...బంధించే వేటగాడు వచ్చాడనే విషయం గుర్తు పెట్టుకోండి

బీఆర్ఎస్ పార్టీ తాము షేర్ అని, కాంగ్రెస్ బబ్బర్ షేర్ అని చెప్పుకుంటున్నాయని కానీ ఆ పులులను బంధించే వేటగాడైన టీఆర్ఎస్ పార్టీ వచ్చిందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కవిత హెచ్చరించారు. ప్రజలకు చేయాల్సింది చాలా ఉందని అందుకోసం ఎంతో క్రమశిక్షణతో పనిచేయాలని పార్టీ కేడర్ కు ఆమె సూచించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు కావాలనుకునే వాళ్లు ప్రజలకు తమ ద్వారా న్యాయం జరుగుతుందని నమ్మకం కలిగించాలని చెప్పారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ లో అన్ని సౌకర్యాలు అందిస్తామని, ప్రజలకు ఉచిత విద్య, వైద్యం ఇస్తామన్నారు. ప్రజల కోసం పనిచేసే తమతో పెట్టుకోవద్దని ప్రత్యర్థి పార్టీలను హెచ్చరించారు.

# నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి డిచ్‌పల్లికి కేటాయించాలి

**పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతి**

డిచ్‌పల్లి, బతుకమ్మ :నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ గిరిజనులకు రిజర్వ్ అయినందుకు డిచ్ పల్లి మండలం కు చెందిన వారికీ ఇవ్వాలి అంటున్నారు బంజారా నాయకులు. శుక్రవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బంజారా నాయకు బలరాం నాయక్ మాట్లాడుతూ నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఈసారి డిచ్‌పల్లి మండలానికి కేటాయించాలని కోరారు . కాంగ్రెస్ పార్టీ తరుపున ఇప్పటివరకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మోపాల్ మండలానికి చెందిన నాయకులు ఇచ్చారని.ఈసారి డిచ్‌పల్లి మండలానికి అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న డిచ్‌పల్లి మండల నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని బంజారా నాయకులు కోరుతు న్నారు. ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఈ అంశంపై సానుకూలంగా స్పందించి డిచ్‌పల్లి మండలానికి చైర్మన్ పదవి దక్కేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మార్కెట్ కమిటీ పదవుల కేటాయింపులో అన్ని మండలాలకు సముచిత ప్రాధాన్యత కల్పించాలని, ఇప్పటివరకు అవకాశం రాని డిచ్‌పల్లి మండలానికి ఈసారి అవకాశం ఇవ్వాలని వారు కోరుతున్నారు. గతంలో. మోపాల్ మండలానికి నాగేష్ రెడ్డి ముప్ప గంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కేటాయిం చారని అన్నారు. యాదగిరి కి ఎస్టీ సెల్ అధ్యక్షులు, ఆదివాసి జిల్లా చైర్మన్ పదవులు ఉన్నాయని వారు ఆరోపించారు.అవకాశం ఇచ్చారని ఇప్పుడు తప్పకుండా డిచ్పల్లి బంజారా నాయకులకు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.పార్టీ కోసం పనిచేస్తున్న స్థానిక నాయకులకు గుర్తింపు లభించేలా అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాథోడ్ జగదీష్ సర్పంచులు పవార్ శాంతి లాల్, రవి, జగన్, దేవి సింగ్, లాల్ సింగ్, నోసీ రామ్ నాయక్, లక్ష్మణ్. . నాయకులు సురేష్ గణేష్ బిజు రాజు తదితరులు ఉన్నారు



# రేషన్ డీలర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### కలెక్టరేట్ ఎదుట నిరసన

### రేషన్ డీలర్లకు 5 వేల గౌరవేతనం అమలు చేయాలని డిమాండ్

నిజామాబాద్ అర్బన్,బతుకమ్మ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేషన్ డీలర్లకు 5 వేల రూపాయల గౌరవ వేతనం చెల్లిస్తామని మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీని వెంటనే అమలు చేయాలని రేషన్ డీలర్లు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ లో గల మేరు సంఘం నుంచి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకురేషన్ డీలర్స్ భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా




కలెక్టర కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేషన్ డీలర్లకు ఆదుకుంటామని ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న రేషన్ డీలర్ల హామీలు నెరవేర్చడం లేదని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి రేషన్ డీలర్లకు గౌరవ వేతనం 5 వేల రూపాయలు అమలు చేయాలని అదేవిధంగా క్వింటాల్ కు కనీసం 300?రూపాయల వరకు కమిషన్ ను పెంచాలని అదేవిధంగా దిగుమతి హమాలి ఖర్చులను ప్రభుత్వమే భరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు జిల్లా అధ్యక్షులు నగేష్ ప్రధాన కార్యదర్శి పార్థసారథి జిల్లా రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత కోసమే దసరా ఆత్మీయ సమ్మేళనం

### మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : మున్నూరు కాపుల ఐక్యత కోసమే దసరా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ తొలి మేయర్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ అన్నారు. శుక్రవారం జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ దసరా పండుగను పురస్కరించుకుని, జిల్లా సంఘం అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి మున్నూరు కాపులు విచ్చేశారు. ఈ సందర్భంగా ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ మున్నూరు కాపులు ఐక్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో రాణించ గలరని ఆలోచించి జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం





ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమ్మేళనంతో పరిచయాలు పెరిగి, ఒకరికొకరు సహాయ సహకారాలు పెరుగుతాయన్నారు. మా నాన్న ధర్మపురి శ్రీనివాస్ సంఘం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, మున్నూరు కాపులందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని సంఘ భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. ఆయన ముందు చూపుతో మున్నూరు కాపులందరికీ సహాయ సహకారాలు అందించారన్నారు. తాను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత వనభోజనాలు ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో మొదటి సారి దసరా సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ఎంతోమంది అహర్నిశలు శ్రమించారని వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మున్నూరు కాపులు జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన అందరికీ హృదయ పూర్వక నమస్కారాలు, దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. మున్నూరు కాపుల అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేశ్వర్, దారం సాయిలు, కోశాధికారి ధర్మపురి సురేందర్, బంటు రాజయ్య, ఆకుల రమేష్, దారం సాయిలు, అన్ని సంఘాల సభ్యులు, వివిధ మండలాల గ్రామాల మున్నూరు కాపులు పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆటల పోటీల్లో, సాంస్కృతి కార్యక్రమాల్లో ప్రతిభ చాటిన అందరికీ ధర్మపురి సంజయ్ మున్నూరు కాపు సంఘ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు.

# స్కీమ్ వర్కర్ల సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : స్కీమ్ వర్కర్ల సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు అన్నారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు సంయుక్త జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శి స్తున్నా యని కనీస వేతనాలు అమ లు జరపకుండా,




కార్మిక చట్టాలు వర్తింప చేయకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా చేస్తున్నారని. రోజు రోజుకీ పని భారం పెంచటమే కాక సమస్యలు తీవ్రమవుతున్నాయని అందువల్ల స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు అమలు జరపాలని, కార్మిక చట్టాలను వర్తింపజేయా లని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇందుకై జిల్లాలోని స్కీం వర్కర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రోజురోజుకీ నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నప్పటికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగకపోవడం పనిగంటలు పెరగటం ఉద్యమాలు చేసిన వారిపై నిర్బంధాన్ని ప్రయోగించటం జరుగుతుందని వీటి మూలంగా తీవ్రమైన అసంతృప్తి స్కీం వర్కర్లలో పెరుగుతుందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే. దేవగంగు, స్వర్ణ, మంగాదేవి, వాణి, జ్యోతి, యమున, రాజ్యలక్ష్మి, శివరాజమ్మ, ఆశా వర్కర్స్, జిల్లా నాయకులు సుకన్య, స్వప్న, రేణుక, ఇందిరా, భాగ్య, తదితరులు తో పాటు ఆయా మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం చట్టరీత్యా నేరం

### ఎస్సై పుష్పరాజ్

సదాశివనగర్, బతుకమ్మ :రోడ్డుపై దాన్యం, మక్కలు, సోయలు పోయడం వల్ల వాహనాలు అదుపుతప్పి తీవ్ర రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని దీనివల్ల ప్రాణ నష్టం జరుగుతుందని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్ర ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు. ఇటీవల కొంతమంది రహదారిపై వడ్లు, మక్కలు, ఇతర ధాన్యాన్ని ఆరబెడుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని ఇది చట్టరీత్యా నేరమని, ప్రమాదకరమని అన్నారు ఈ సందర్భంగా ఎస్సై పుష్పరాజ్ మాట్లాడుతూ రోడ్డుపై ధాన్యం పోయడం వల్ల వాహనాలు అదుపుతప్పి తీవ్ర రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. దీనివల్ల ప్రాణ నష్టం జరిగితే దానికి పూర్తి బాధ్యులు ధాన్యం ఆరబెట్టిన వారేనన్నారు. ఇకపై ఎవరూ ప్రధాన రహదారిపై, గ్రామ రహదారులపై ధాన్యం ఆరబెట్టరాదు,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు చేసి, జరిమానా, చట్టపరమైన చర్యలు తీసుకోబడునన్నారు. దీనివల్ల జరిగే ఏ ప్రమాదానికైనా ధాన్యం యజమానే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎస్సై తెలిపారు.



## వైద్య చికిత్సకు ఆర్థిక సాయం అందించండి

### కుటుంబ సభ్యుల వేడుకోలు

కమ్మర్ పల్లి, బతుకమ్మ : కమ్మర్‌పల్లి మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి సరిత (32) తీవ్ర అనారోగ్యంతో నిజామాబాద్‌లోని డ్రీమ్‌ల్యాండ్ హోప్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. చికిత్సకు పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని,ఇప్పటికే చికిత్స కోసం సుమారు రూ.2 లక్షలు అప్పు చేసి ఖర్చు చేసినప్పటికీ, ఆరోగ్యం మెరుగుపడలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తదుపరి వైద్య చికిత్స అందించే స్తోమత లేదని ,దాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి సరిత ప్రాణాలను కాపాడాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. సహాయం చేసే వారు 7995498853 (సరిత), 6309672193 (కమ్మరి రాకేష్) నంబర్లకు ఫోన్ పే చేసి ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటున్నారు.



### ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లు

## దేశంలో అమలు చేయాలి

### జిల్లాకు చేరిన ఆర్థిక రిజర్వేషన్ల అవగాహన రథయాత్ర




ఇందూర్, బతుకమ్మ :కుల వివక్షకు స్వస్తి పలికి,ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆర్థిక రిజర్వేషన్ల అవగాహన రథయాత్ర కొనసాగుతుంది. ఆర్థిక్, ఆధార్, ఆరక్షన్ ఆందోళన్ సంస్థ అధ్యక్షుడు ప్రవీణ్ అరోరా ఆధ్వర్యంలో చేపట్టిన ఈ రథయాత్ర ని జామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డులో గల ఓ హాల్ లో మీడియాతో వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజల్లో ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా యాత్ర నిర్వహిస్తున్నామని సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. అక్టోబర్ 2న ఢిల్లీలోని రాజ్‌ఘాట్ నుంచి ప్రారంభమైన ఆర్థిక రిజర్వేషన్ల అవగాహన రథయాత్ర కామారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకుంది. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో పర్యటిస్తూ ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్ల ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వాహకులు ఈ యాత్రను చేపట్టారు. కులాల ఆధారంగా కాకుండా ఆర్థిక పరిస్థితుల ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నారు. యువత, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమంలో భాగస్వాములై ఐక్యంగా, అభివృద్ధి చెందిన భారత దేశ నిర్మాణానికి కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ రథయాత్ర కార్యక్రమంలో ఆర్థిక,ఆధార్,ఆరక్షణ ఆందోళన్ తెలంగాణ కోఆర్డినేటర్ కర్ణాకర్ రెడ్డి, జి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## తీర్మన్ పల్లి వీడిసి పై చర్యలు తీసుకోవాలి

### సదాశివ నగర్ ఎమ్మార్వోకు

### గౌడ కల్లు గీత కార్మిక సంఘం వినతి

సదాశివనగర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం తిర్మన్ పల్లి గ్రామంలో కల్లు గీత కార్మిక కుటుంబాలను గ్రామ సాంఘిక బహిష్కరణ చేసిన గ్రామ కమిటీ పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లింగా గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సైదగౌని వెంకట్ గౌడ్, జైగౌడ జిల్లా అధ్యక్షులు మురళి గౌడ్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సదాశివ నగర్ మండలం తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాటాడుతూ తిర్మన్ పల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం గౌడ కులస్తులను గ్రామ కమిటీ డబ్బులు డిమాండ్ చేశారని, గౌడ కులస్తులు డబ్బులు ఇవ్వకపోతే గ్రామ బహిష్కరణ చేస్తారని, గౌడ కులస్తులు తో ఎవ్వరూ మాట్లాడవద్దని, ఎవరు వస్తువులు ఇవ్వద్దని, ఇస్తే 5 వేల రూపాయలు జరిమానా విధిస్తామని గ్రామంలో చాటింపు వేయించారన్నారు. కావున సమాంతరంగా ప్రభుత్వం నడుపుతున్న గ్రామ కమిటీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి కూడా వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామా గౌడ్, తిర్మమన్ పల్లి గీత కార్మికులు స్వామి గౌడ్, మైసాగౌడ్, మల్లా గౌడ్, శ్రావణ్ గౌడ్, లక్షణ్ గౌడ్, చిన్న మైసా గౌడ్, మహేష్ గౌడ్, బాలా గౌడ్, మండల గౌడ సంఘం నాయకులు సాయి గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రెండ్స్ జోన్ గ్రూప్స్‌చే జిపిఎస్ పాఠశాలకు టీవీ అందజేత



ఇందూర్, బతుకమ్మ : నిజామాబాద్ నగర ఫ్రెండ్స్ జోన్ గ్రూప్ ఆధ్వర్యంలో జిపిఎస్ కోటగల్లి శంకర్ భవన్ ప్రాథమిక పాఠశాలకు 40 ఇంచుల స్మార్ట్ టీవీ ని నగర మేయర్ కూరగాయల ఉమారాణి చేతులమీదుగా హెడ్మాస్టర్ రామచందర్ గైక్వాడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ కూరగాయల ఉమారాణి, నిజామాబాద్ సౌత్ ఎంఈఓ సాయి రెడ్డి, నార్త్ మాజీ ఎంఈఓ ఆర్వీఎన్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ టిఎల్ఎం ను ఉపయోగించి విద్యార్థులకు బోధించాలని అప్పుడే విద్యార్థులు చక్కగా అవగాహన చేసుకుంటారని అన్నారు. పాఠ్యాంశానికి సంబంధించి టిఎల్ఎం ను ఉపాధ్యాయులు ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఫ్రెండ్స్ జోన్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ ఉత్తర దక్షిణ మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల్లో భాగంగా ఫ్రెండ్స్ జోన్ తరఫున సహకారం అందిస్తామని పాఠశాలలో వంద శాతం నమోదు నిలకడ సాధించి ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచడానికి ఫ్రెండ్స్ జోన్ కృషి చేస్తుందని అన్నారు. రూరల్ లో ఉన్న పాఠశాలలకు కూడా తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాయన్న, కాంగ్రెస్ నాయకులు శివ, దౌలత్ చక్రి, నవీన్, ఉపాధ్యాయులు డైమండ్ ప్రసన్న, లక్ష్మి, సౌందర్య, నందిని, సంతోష్ తో పాటు ఫ్రెండ్స్ జోన్ ఫౌండర్ ప్రవీణ్ కుమార్, మాలోత్ తోలియా, సంజీవ్, నగేష్, జెస్సి రాజు, మనోజ్ కుమార్, సాయి తేజ, రవితేజ, వినోద్, నాగేంద్ర, సాయిలు, రాకేష్,నిఖిల్,చందు, ముకుంద్, నవనీత్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాంచందర్ గైక్వాడ్‌కు సన్మానం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందుతున్న జిపిఎస్ కోట గల్లి ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వార్డును శుక్రవారం ఫ్రెండ్స్ జోన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ దక్షిణ మండలఎంఈఓ సాయి రెడ్డి, ఉత్తర మండల మాజీ ఎంఈఓ ఆర్ వి ఎన్ గౌడ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ జోన్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, జోన్ సభ్యులు  మాలోత్ తోలియా, సంజీవ్, నగేష్, జస్సిరాజు, మనోజ్ కుమార్, సాయి తేజ, రవితేజ, వినోద్, నాగేంద్ర, సాయిలు, రాకేష్, నిఖిల్, చందు, ముకుంద్, నవనీత్, ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు దయానంద్, ప్రసన్న,లక్ష్మి, సౌందర్య, నందిని, సంతోష్ తదితరులున్నారు.

## సుదర్శన్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో నాయకులు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డికి దసరా పండుగను పురస్కరించుకుని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. శుక్రవారం హైదరాబాద్ లోని సుదర్శన్ రెడ్డి స్వగృహంలో నిజామాబాద్ జిల్లా పక్షాన మర్యాదపూ ర్వకంగా కలిసి?శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఉద్యోగుల సమస్యలపై చర్చించగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వీరితోపాటు టిఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగు శ్రేయస్కరం

### అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు

బోధన్, బతుకమ్మ : ఎల్‌నినో కారణంగా ఏర్పడిన ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో వరికి బదులుగా రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం ఎంతో శ్రేయస్కరం అని అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావులు సూచించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు వాస్తవ పరిస్థితుల గురించి తెలియజేసేందుకు వీలుగా శుక్రవారం బోధన్ నియోజకవర్గానికి సంబంధించి బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ హాల్ లో, బాన్సువాడ నియోజకవర్గానికి సంబంధించి వర్ని లోని సీ.డీ.సీ భవనంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో అదనపు



కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం లోటు, భూగర్భ జలాల తగ్గుదల వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. నీటి లభ్యతను బట్టి పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించుకుంటూ, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో తగిన మార్పులు చేసుకోవడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవడంతో పాటు రైతులు మెరుగైన ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. వరి సాగు చేస్తే సాగు నీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ  సదస్సులలో బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, డీఎస్ఓ శ్రీకాంత్, జిల్లా సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, పశు సంవర్ధక, ఉద్యానవన, విద్యుత్, భూగర్భ జలాలు, నీటి పారుదల, గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జనగణనలో బీసీ కులగణన కాలం చేర్చాలి.!

### ఎస్సీ, ఎస్టీ, బీసీ, రైతు డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి
### బీఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ డిమాండ్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న 2027 జనగణనలో బీసీ కులగణన కాలన్ని చేర్చాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన బీసీ,ఎస్సీ,ఎస్టీ, రైతు డిక్లరేషన్ల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్)రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ బహుజన లెఫ్ట్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 2026 అక్టోబర్ 23 నుంచి నవంబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లా కేంద్రాల్లో నిర్వహించను న్న రౌండ్ టేబుల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఆయన ప్రజాస్వామిక వాదులు, సామాజిక న్యాయ




ఉద్యమకారులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో సామాజిక న్యాయం సాధించాలంటే కులాలవారీగా జనాభా లెక్కలతో పాటు ప్రజల సామాజిక,ఆర్థిక,విద్యా,ఉపాధి స్థితిగతులపై సమగ్ర సమాచారం సేకరించి ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందన్నారు. బిఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్. సిద్ది రాములు మాట్లాడుతూ దేశ జనాభాలో బీసీలకు సంబంధించిన కచ్చితమైన గణాంకాలు అందుబాటులో ఉంటేనే విద్య,ఉద్యోగాలు,రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాలు, బడ్జెట్ కేటాయింపుల్లో జనాభా దామాషా ప్రకారం న్యాయం చేయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బిఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకురాలు సబ్బని లత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో బీసీల కులాలవారీ జనాభా వివరాలను నమోదు చేయడానికి ప్రత్యేక కాలమ్‌ను చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోయడ నర్సింహులు మాట్లాడుతూ కులగణన ద్వారా వెలుగులోకి వచ్చే సామాజిక,ఆర్థిక అసమానతలను తొలగించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన విధానాలను రూపొందించాలని కోరారు. బిఎల్ ఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు మైత్రి రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైతు డిక్లరేషన్ల హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించకుండా, వాటి అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బిఎల్ ఎఫ్ జిల్లా కన్వీనర్లు కె.మధు, కె. శ్రీనివాస్ లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బిడిఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తెల్లారే సంజయ్,బిఎల్ ఎఫ్ నగర నాయకులు హైమద్ హుస్సేన్,చంద్రా గౌడ్, మాధవ్, లక్ష్మి, దుర్గా, గీతాంజలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిరోధానికి. సమిష్టిగా కృషి చేయాలి

### అదనపు కలెక్టర్ భుజంగరావు

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం అదనపు కలెక్టర్ భుజంగరావు, అదనపు డీసీపీ శుభం నగ్రాలేల నేతృత్వంలో మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరుగగా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి,  ఇకపై అవలంభించాల్సిన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలంను కట్టడి చేసేందుకు గట్టి నిఘా ఉంచాలన్నారు. క్లోరోఫాం, డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటి వాటిని వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తుండడం వల్ల అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎవరు కూడా కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అవగాహన కల్పించాలని సూచించారు.  నిరంతర దాడులు కొనసాగిస్తూనే, మత్తు పదార్థాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు.  ఈ సమావేశంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఆరుతడి పంటలపై అధికారుల అవగాహన

మాక్లూర్, బతుకమ్మ :  మాక్లూర్ మండలంలోని బోర్గం కె గ్రామంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి పద్మ ఆధ్వర్యంలో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. తక్కువ నీటి లభ్యత, కరెంటు కొరత ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం,  వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గడంతో, వ్యవసాయ శాఖ బోర్గం కే గ్రామాల్లోని రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించిండి.వరి సాగు చేస్తే నీరు సరిపోక నష్టపోయే ప్రమాదం ఉన్నదని  అందుకే అరుతడి పంటలైన మొక్కజొన్న, జొన్న, నువ్వు లు, వేరుశనగ,కూరగాయలు లాంటివి సాగుచేసుకోవాలని  రైతులకు సూచించారు. దీనివలన పంట మార్పిడి జరిగి భూసారం పెరుగుతుంది. రైతు లకు ఉపయోగపడేలా తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను ఇచ్చే ప్రముఖ ఆరుతడి పంటలు సాగు చేయాలి అని రైతులను కోరా రు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.



# లోహపు వెల్డింగ్‌తో అద్భుతంగా బతుకమ్మ తయారీ

### రాజారపు సతీష్ ప్రతిభకు సర్వత్రా ప్రశంసలు

ఏర్గట్ల,బతుకమ్మ: తెలంగాణ అస్తిత్వానికి, ప్రకృతి ఆరాధనకు నిలువెత్తు రూపం మన బతుకమ్మ పండుగ ఇట్టి పండుగ విశిష్టతను చాటిచెప్పేలా నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన శ్రీ బాలాజీ వెల్డింగ్ వర్క్స్ షాప్ యజమాని యువ సాంకేతిక నిపుణుడు, విశ్వబ్రాహ్మణ జాతికి చెందిన రాజారపు సతీష్ తన చేతులతో మలచిన అద్భుత బతుకమ్మ విగ్రహం ప్రస్తుతం అందరినీ మంత్రముగ్ధులను చేస్తోంది.తన వృత్తిపరమైన వెల్డింగ్ నైపుణ్యానికి,భక్తిభావనను జోడించిన రాజారపు సతీష్ ఈ సరికొత్త లోహ బతుకమ్మ కళాకృతిని సృష్టించారు.సాధారణంగా పూలతో పేర్చే బతుకమ్మను,కాకుండ పర్మినెంట్ గా నిలిచిపోయేలా గట్టి లోహపు భాగాలతో, ఎంతో సూక్ష్మమైన వెల్డింగ్ పనితనంతో ఆయన రూపకల్పన చేయడం విశేషం. అలాగే వెల్డింగ్ పనితనమే కాకుండా తాను లోహం తో తయారుచేసిన బతకమ్మకు తానే స్వయంగా రంగులు వేసి చూపరులను ఆకట్టుకునేలా చేసిన రాజారపు సతీష్ ను ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన ప్రజలు మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి సందర్భంలో రాజారపు సతీష్ మాట్లాడుతూ తాను వెల్డింగ్ పనిముట్లతో తయారుచేసిన బతుకమ్మను,ఆకట్టుకుంటున్న రంగుల అమరిక-దైవిక రూపం,ఈ విగ్రహాన్ని బతుకమ్మ సాంప్రదాయానికి అద్దం పట్టేలా ఎరుపు ఆకుపచ్చ తెలుపు మరియు పసుపు రంగుల పూల వరుసలతో అత్యంత రమణీయంగా తాను స్వ హస్తాలతో స్వయంగా రంగులు వేయడం జరిగిందని అన్నారు.విగ్రహం పైభాగంలో ఉన్న స్వచ్ఛమైన 'గౌరమ్మ' ముఖ రూపం,ఆమె ధరించిన బంగారు వర్ణపు కిరీటం దైవిక కళను ఉట్టిపడేలా చేస్తున్నాయి. మరియు తెలంగాణ ప్రభుత్వ అధికారిక గుర్తింపును ప్రతిబింబించేలా దీనిపై ప్రత్యేక బోర్డును కూడా ప్రదర్శించారు.( శ్రీ బాలాజీ వెల్డింగ్ వర్క్స్ ) ఏర్గట్ల రాజారపు సతీష్ బతకమ్మతో, మాట్లాడుతూ"తెలంగాణ సంస్కృతి అంటే నాకు ఎంతో గర్వకారణం.నేను చేస్తున్న వెల్డింగ్ కల ద్వార నా యొక్క చేతులతో అమ్మవారికి ఏ రకంగా సేవ చేయాలి అని ఆలోచించినప్పుడు ఈ ఆలోచన వచ్చింది.రాత్రి పగలు శ్రమించి,ప్రతి చిన్న భాగాన్ని ఎంతో జాగ్రత్తగా వెల్డింగ్ చేసి ఈ ,,బతుకమ్మ,,ను తయారు చేశాను.దీనిని చూసిన గ్రామసులు,స్థానిక మహిళలు ఎంతో ప్రేమతో అభినందిస్తుంటే నా శ్రమంతా మర్చి పోయానని అన్నారు. నేను చేస్తున్న వెల్డింగ్ వర్క్ షాప్ పనికేవలం వ్యాపార దృక్పథంతోనే కాకుండ పండుగ విశిష్టతను చాటడానికి ఒక సామాన్య వెల్డింగ్ కార్మికుడిగా తన నైపుణ్యంతో చేసిన ఈ వినూత్న ప్రయత్నం స్థానికంగా పెను సంచలనం సృష్టిస్తోంది.



ఏర్గట్ల గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ జాతికి చెందిన రాజారపు సతీష్‌లోని ఈ అద్భుతమైన కళా ప్రతిభను గుర్తించి ప్రభుత్వం మరియు అధికారులు ప్రోత్సహించాలని ఏర్గట్ల మండల ప్రజలు స్థానిక గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఇందూరులో 'హనుమాన్ కథ' వైభవం అద్భుతం..

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : హనుమాన్ కథ వైభవం ప్రవచన రూపంలో అందించడం ఎంతో అద్భుతంగా ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని శ్రద్ధానంద్ గంజిలో నిర్వహించిన హనుమాన్ కథ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్ట్, గీత పరివార్ అధ్యక్షులు శ్రీ గోవిందు గిరిజి మహారాజ్ ఇందూరుకు రావడం, హనుమాన్ కథ వినిపించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సాధారణంగా హనుమంతుడి చరిత్ర అందరికీ తెలుసని, కానీ తెలియని విషయాలు ప్రవచన రూపంలో స్వామీజీ అందజేశారన్నారు. కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన రమేష్ కుమార్,



సురేష్ కుమార్ డాలియా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటి యువత హిందూ దేవుళ్ళ చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆధునికత, సాంకేతికతతో పాటు ఆధ్యాత్మిక వైపు కూడా అడుగులు



వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, కార్పొరేటర్లు బట్టు రాఘవేందర్, మల్కాయి మహేందర్, నాయకులు పంచారెడ్డి శ్యామ్, పవన్ ముందడ, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి పేరుతో పరిచయం.. 20 మంది మహిళల హత్యలు!

### సైనైడ్ మోహన్ కేసులో వెలుగుచూసిన సంచలన విషయాలు

వెబ్ డెస్క్, బతుకమ్మ : కర్ణాటకకు చెందిన మాజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ మోహన్ కుమార్ అలియాస్ 'సైనైడ్ మోహన్' మహిళలను లక్ష్యంగా చేసుకుని వరుస హత్యలకు పాల్పడిన కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 2003 నుంచి 2009 మధ్య పెళ్లి చేసుకుంటానని నమ్మించి, వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలను మోసం చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**పెళ్లి చేసుకుంటానని నమ్మించి..**

కట్నం అవసరం లేదని చెప్పి, తప్పుడు పేర్లతో మహిళలకు పరిచయమయ్యేవాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి వారితో సన్నిహితంగా మెలిగేవాడు. అనంతరం వారిని ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి, లాడ్జీల్లో బస చేసేవాడు.

**బంగారం, నగదు దోచుకునేందుకు పథకం**

పెళ్లి ఆచారాల కోసం వెళ్లాలని చెప్పి మహిళల బంగారు ఆభరణాలు, నగదును గదుల్లోనే ఉంచేలా చేసేవాడు. ఆ తర్వాత వాటిని దోచుకుని తన నేరాలకు పాల్పడినట్లు కేసు వివరాలు పేర్కొంటున్నాయి.

**గర్భనిరోధక మాత్ర పేరుతో సైనైడ్**

బస్టాండ్ల సమీపంలోని పబ్లిక్ టాయిలెట్ల వద్ద గర్భనిరోధక మాత్రగా నమ్మించి పొటాషియం సైనైడ్ ఇచ్చేవాడని దర్యాప్తులో వెల్లడైంది. మహిళలు మరణించిన తర్వాత వారి ఆభరణాలు, నగదుతో అక్కడి నుంచి పరారయ్యేవాడు. మైసూరు, మడికేరి, హాసన్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. తొలుత కొన్ని మరణాలను ఆత్మహత్యలుగా భావించారు.

**ఫోన్ కాల్స్‌తో బయటపడిన నేరాలు**

2009లో అనిత అనే 22 ఏళ్ల యువతి అదృశ్యమైన కేసు దర్యాప్తులో ఫోన్ కాల్ వివరాల ఆధారంగా పోలీసులు మోహన్ కుమార్‌ను గుర్తించారు. అదే ఏడాది అక్టోబర్ 21న దేరళకట్టె సమీపంలో అతడిని అరెస్ట్ చేసినట్లు కేసు వివరాలు వెల్లడిస్తున్నాయి. అతడి వద్ద సైనైడ్ ప్యాకెట్లు, నకిలీ గుర్తింపు కార్డులు, సిమ్ కార్డులు, బంగారు ఆభరణాల తాకట్టు రసీదులు లభించినట్లు సమాచారం.



**20 హత్య కేసుల్లో దోషిగా నిర్ధారణ**

కర్ణాటకతో పాటు కేరళ, తమిళనాడు ప్రాంతాల్లో మొత్తం 20 మంది మహిళల హత్యలకు సంబంధించిన కేసుల్లో అతడు విచారణ ఎదుర్కొన్నాడు. 2013 నుంచి 2020 మధ్య ఈ కేసుల్లో దోషిగా తేలినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఐదు కేసుల్లో విధించిన మరణశిక్షలను అనంతరం జీవిత ఖైదుగా మార్చగా, ఇతర కేసుల్లోనూ జీవిత ఖైదు శిక్షలు విధించారు. పెళ్లి అనే నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని సాగించిన ఈ నేరాల పరంపర, మహిళల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగించిన ఘటనగా నిలిచిపోయింది.

# బిక్కనూర్‌లో పలు స్వీట్ షాప్‌లలో తనిఖీలు

బిక్కనూర్, బతుకమ్మ : కామారెడ్డి కమిషనర్ ఆదేశాల మేరకు భిక్కనూరులోని పలు స్వీట్ షాపుల్లో శుక్రవారం ఆహార భద్రతా అధికారులు తనిఖీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా గడువు ముగిసిన ఆహార పదార్థాలను గుర్తించి ధ్వంసం చేశారు. అపరిశుభ్ర వాతావరణం ఉన్న దుకాణాలకు నోటీసులు జారీ చేశారు. అనుమానాస్పద ఆహార నమూనాలను సేకరించి పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దుకాణదారులకు సూచించారు.

### పదో తరగతి పరీక్షల ఫీజుల

## చెల్లింపుల షెడ్యూల్ విడుదల




కామారెడ్డి, బతుకమ్మ : మార్చి 2027లో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు షెడ్యూల్ విడుదలైంది. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 16 వరకు రూ.125 అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చని కామారెడ్డి జిల్లా డీఈఓ మల్లికార్జున్ తెలిపారు. వృత్తి విద్యార్థులు అదనంగా రూ.60 చెల్లించాలని,గడువు తర్వాత రూ.50,రూ.200, రూ.500 అపరాధ రుసుములతో మూడు విడతల్లో ఫీజు చెల్లించే అవకాశం ఉందన్నారు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



ఆర్మూర్, బతుకమ్మ : రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సచివాలయంలో తన ఛాంబర్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గానికి అదనంగా వెయ్యి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, నూతన మండలమైన ఆలూర్ కు ఎమ్మార్వో ఆఫీస్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, అలాగే ఆర్మూర్ పట్టణంలో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ ఆఫీస్ మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## అమ్మమ్మకు 100వ జన్మదినోత్సవం తెలిపిన మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : అమ్మమ్మ(గందె కళావతి) 100వ జన్మదినోత్సవం సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఒక శతాబ్దపు జీవన ప్రయాణం అనేది ఎంతో గొప్ప విషయమని, వందేళ్ల జీవితంలో ఎన్నో అనుభవాలు, మధుర జ్ఞాపకాలు, కుటుంబ విలువలు, ప్రేమాను రాగాలు ఇమిడి ఉంటాయని పేర్కొన్నారు. అమ్మమ్మ తన జీవిత ప్రయాణంలో కుటుంబ సభ్యులకు అందించిన ప్రేమ, ఆప్యాయతలు, విలువలు,ఆశీర్వాదాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో అమ్మమ్మ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని, ఆమె ఆశీర్వాదాలు కుటుంబ సభ్యులందరికీ ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అమ్మమ్మ ఆశీర్వాదం కుటుంబానికి కొండంత అండ అని, ఆమె జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని గణేష్ బిగాల పేర్కొన్నారు.

## అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎన్నికైన న్యాయవాది పోతు కల్యాణి



నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యురాలు పోతు కళ్యాణి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎన్నికయ్యారు. తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహించిన అర్హత పరీక్షలలో ఆమె తొమ్మిదవ ర్యాంక్ సాధించారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎన్నిక అయినట్లు బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది.కళ్యాణి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ కార్యాలయంలో జాయిన్ అవుతారు.ఆమె ఎక్కడ నియమించాలో అనేది డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ నిర్ణస్తుంది. కళ్యాణి స్వస్థలం రాజన్న సిరిసిల్ల జిల్లా కోలేం గ్రామం. కరీంనగర్ లో ప్రాథమిక, ఉన్నత విద్యాబ్యాసం చేశారు. కరీంనగర్ కుమరయ్య న్యాయ కళాశాలలో న్యాయ శాస్త్రంలో పట్టభద్రులయ్యారు. 2020 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకుని నిజామాబాద్ బార్ అసోసియేషన్ లో సభ్యురాలుగా చేరారు. కళ్యాణి భర్త నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠ రావు, ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి ఆమెకు అభినందనలు తెలిపారు.

# తల్లిని కొడుకును హత్య చేసిన ఇద్దరికి జీవిత కారాగార శిక్షలు...

**తమ్ముడి భార్యను ఆమె రెండేళ్ల కొడుకును భార్యతో కలిసి హత్య చేసిన బావ**

**తమ్ముడి ఆస్తిపై కన్నేసి కడతేర్చిన వైనం**

**49 పేజీల తీర్పు వెలువరించిన నిజామాబాద్ సెషన్స్ జడ్జి భారత లక్ష్మీ**

**పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి వెల్లడి**

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :సొంత మరదలు ఆమె రెండు సంవత్సరాల కుమారుడిని గొంతుకు నైలాన్ తాడు బిగించి హత్య చేసిన దాసరి రాజశేఖర్ కు ఆయన భార్య దాసరి నాగలక్ష్మి కి జీవిత కారాగార శిక్షలు విదిస్తూ నిజామాబాద్ సెషన్స్ జడ్జి జీవిఎన్ భారత లక్ష్మి శు క్రవారం తీర్పు చెప్పారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నవీపేట్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ కు చెందిన దాసరి రాజశేఖర్, దాసరి రాజబాబు అన్నదమ్ములు వీరికి స్థిర చర ఆస్తులు ఉన్నాయి. చిన్నవాడైన రాజబాబుకు భార్య పిల్లలు ఉన్నారు. ఇతనికి మతిస్థిమితం సరిగా లేనందున ఏమి తెలియకుండా ఉండేవాడు. తమ్ముని మానసిక పరిస్థితిని చూసిన అన్న రాజశేఖర్ తమ్మునికి దక్కాల్సిన ఆస్తిపాస్తులను కాజేయాలని దురాలోచన చేసి తమ్ముడి భార్య లత ను ఆమె రెండేళ్ల చిన్న కుమారుడు హర్షవర్ధన్ ను చంపివేసి ఆస్తినంత కాజేయాలని పథకం వేసి 2022 ఆగస్టు 2న అర్ధరాత్రి సమయం దాటిన తరువాత తమ్ముని గుడిసె లోకి వెళ్లాడు. రాజశేఖర్ అతని భార్య నాగలక్ష్మి ఇద్దరు లత ను ఆమె కుమారుడు హర్షవర్ధన్ ల గొంతు చుట్టు నైలాన్ తాడు బిగరగా బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. ఇద్దరి శవాలను తన టాటా ఇండిక కారులో మోర్తాడ్ మండల గాండ్లపేట్ గ్రామ శివారు దగ్గర జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న తుమ్మ చెట్లలో పడివేశారు. లత తండ్రి గండయ్య పిర్యాదుతో ప్రాథమిక విచారణ నివేదికను రూపొందించిన మోర్తాడ్ పోలీస్ స్టేషన్ హౌస్ అధికారి ముత్యంరాజు తదనంతర నేర విచారణకై భీంగల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర్లుకు అప్పగించారు.నేర విచారణలో భాగంగా నవీపేట్ నుండి జానకం పేట్ అంకపూర్, ఆర్మూర్, మోర్తాడ్ లలో గల సీసీటీవీ పుటేజీలు పరిశీలించి అందులో కారు కదలికలను గుర్తించి అవి రాజశేఖర్ ఉపయోంచిన కారువేనని తెలుసుకుని పరారీలో ఉన్న భార్యభర్తలను కొన్ని రోజులలోనే అదుపులోకి తీసుకుని సాక్షుల ముందు వారి నేరాంగీకారాన్ని నమోదు చేశారు. అన్నదమ్ములకు సంబందించిన నవీపేట్, నిజామాబాద్ నగరంలోని చంద్రశేఖర్ కాలనీ,గంగాస్తాన్ లో గల ప్లాట్స్ కాగితాలను సంబందిత అధికారుల నుంచి సేకరించి నిజామాబాద్ నగరంలో ఉన్న ప్లాట్ తన తమ్మునికి తెలవకుండా అమ్మగా వచ్చిన అరవై ఆరు లక్షల రూపాయలు విషయాలు, హత్యల అనంతరం రాజశేఖర్ ఫోన్లో డిలీట్ చేసిన వాట్స్ అఫ్ చాట్ ను జియో, ఎయిర్ టెల్, వోడాపోన్ అధికారుల నుంచి సేకరించి పూర్తి డాక్యుమెంట్ జత చేసి 31 మంది సాక్షులతో కూడిన చార్జీషీట్ ను కోర్టులో ధాఖలు చేశారు.హత్యలలో ప్రధాన ముద్దాయిగా రాజశేఖర్ రెండవ ముద్దాయిగా ఆయన భార్య నాగలక్ష్మి, మూడవ ముద్దాయిగా వనం సాయిబాబా నాల్గవ, ఐదవ ముద్దాయిలుగా రాజశేఖర్ వరుసకు మామ అయిన కోయ గంగాధర్ అత్త కోయ నాగమణి లను పేర్కొన్నారు. హత్యలకు మిగతా ముద్దాయిలు సంహరించి ప్రోత్సహించారని అభియోగాలు మోపారు.నేర న్యాయ విచారణలో భాగంగా చార్జిషీట్ అనుసారం 30 మంది సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసిన సెషన్స్ కోర్టు, 59 ధ్రువీకరించు కున్న పత్రాలు, 14వస్తుగత సాక్ష్యాలు మార్క్ చేసుకుని ప్రాసిక్యూషన్, డిఫెన్స్ కౌన్సిల్ ల వాదనలు విన్నది. లత, హర్షవర్ధన్ లను హత్య చేసింది సాక్ష్యాలను తారుమారు చేయడానికి ప్రయత్నాలు చేసింది రాజశేఖర్, నాగలక్ష్మి లేనని సెషన్స్ జడ్జి భారత లక్ష్మి తమ తీర్పులో నిర్ధారించారు. హత్య నేరంకుగాను జీవిత కారాగార శిక్షతో పాటు ఇరవై వేల రూపాయల జరిమానా విధించారు. సాక్ష్యాలను రూపుమాపడానికి ప్రయత్నాలు చేసినందున మరో ఏడు సంవత్సరాల కఠిన జైలుశిక్షతో పాటు ఇరవై వేల రూపాయల జరిమానా విదిస్తూ తీర్పు ప్రకటించారు. మిగతా ముద్దాయిలు సాయిబాబా, గంగాధర్,నాగమణి లకు హత్యలో ప్రమేయం లేనందున నిర్దోషులుగా విడుదల చేశారు.

## 2050 నాటికి ప్రతి ముగ్గురు భారతీయుల్లో ఒకరికి ఊబకాయం.. చర్యలు తప్పనిసరి అంటున్న సంస్థలు..

వెబ్ డెస్క్, బతుకమ్మ: ప్రపంచ ఆరోగ్యానికి పొంచి ఉన్న పెను ముప్పుల కంటే అధిక శరీర కొవ్వుతో కలిగే ఆరోగ్య నష్టాలను నివారించడం ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందవచ్చని ది లాన్సెట్ కమిషన్ వెల్లడించింది. 204 దేశాలు, ప్రాంతాలకు సంబంధించిన ప్రమాద అంచనాలను ఇన్స్టిట్యూట్ ఫర్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్ (ఐహెచ్ఎంఈ) విశ్లేషణ ఆధారంగా ఈ కమిషన్ రూపొందించింది. మహమ్మారులు, వాతావరణ మార్పులు, యాంటీమైక్రోబియల్ ఔషధ నిరోధకత, అణు సంఘర్షణ వంటి విపత్కర ముప్పులను ఇందులో గుర్తించింది. అయితే, నివారించగల ఆరోగ్య నష్టాల పరంగా అధిక శరీర కొవ్వు సమస్య వీటన్నింటి కంటే ముందున్నట్లు నివేదిక పేర్కొంది. అయితే, ఈ నివేదికను ప్రభుత్వ విధాన ప్రాధాన్యాల స్థిరమైన ర్యాంకింగ్‌గా పరిగణించకూడదని లాన్సెట్ సంపాదకులు స్పష్టం చేశారు. వాషింగ్టన్ విశ్వవిద్యాలయానికి చెందిన కమిషన్ సహాధ్యక్షుడు క్రిస్టోఫర్ ముర్రే మాట్లాడుతూ, ముప్పులను ఎదుర్కొనేందుకు మానవాళికి ఇప్పటికీ చర్యలు తీసుకునే సామర్థ్యం ఉందనేదే ఈ నివేదికలోని ప్రధాన సందేశమని పేర్కొన్నారు.

మూడో వంతు మందికి ఊబకాయం..

భారత్ విషయానికి వస్తే, గత కొన్నేళ్లుగా లాన్సెట్ ప్రచురించిన అధ్యయనాలు ఊబకాయం పెరుగుదలపై హెచ్చరిస్తున్నాయి. దేశంలోని వివిధ వయసుల వారిలో ఈ సమస్య వేగంగా పెరుగుతున్నట్లు ఆ అధ్యయనాలు వెల్లడించాయి. 2050 నాటికి భారతీయుల్లో దాదాపు మూడో వంతు మంది అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడే అవకాశం ఉందని అంచనా వేశాయి. ఇప్పటికే దేశంలో మధుమేహంతో బాధపడుతున్న వారి సంఖ్య 10 కోట్లకు పైగా ఉంది. ఈ పరిస్థితికి ఊబకాయం కూడా తోడవడంతో, మధుమేహం, ఊబకాయం కలిసిన డయాబెసిటీ తీవ్రమైన ప్రజారోగ్య సంక్షోభంగా మారుతోంది.

పెద్దల్లో వేగంగా పెరుగుతున్న సమస్య..

గత మూడు దశాబ్దాల్లో భారత్‌లో పెద్దల ఊబకాయం రేట్లు అనేక రెట్లు పెరిగాయి. 2024 ఫిబ్రవరిలో నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ రిస్క్ ఫ్యాక్టర్ కొలాబరేషన్ (ఎన్‌సీడీ-ఆర్ఐఎస్‌సీ), ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో నిర్వహించిన ప్రపంచవ్యాప్త విశ్లేషణను లాన్సెట్‌లో ప్రచురించింది. ఈ అధ్యయనం ప్రకారం, భారతీయ మహిళల్లో ఊబకాయం రేటు 1990లో 1.2 శాతంగా ఉండగా, 2022 నాటికి 9.8 శాతానికి పెరిగింది. పురుషుల్లో ఇదే రేటు 0.5 శాతం నుంచి 5.4 శాతానికి చేరుకుంది. ప్రపంచ స్థాయిలో పోలిస్తే ఈ రేట్లు ఇంకా తక్కువగానే ఉన్నప్పటికీ, పెరుగుదల వేగం, దేశ జనాభా భారీగా ఉండడం నిపుణులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. 2022లో మహిళల్లో ఊబకాయం ప్రాబల్యం పరంగా 197 దేశాల్లో భారత్ 182వ స్థానంలో, పురుషుల్లో 180వ స్థానంలో నిలిచింది.

ఏటా పెరుగుతున్న సంఖ్య..

ఐహెచ్ఎంఈ నేతృత్వంలో రూపొందించిన గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ అంచనాలను 2025 మార్చిలో లాన్సెట్ ప్రచురించింది. ఈ అధ్యయనం సమస్య తీవ్రతను సంఖ్యల రూపంలో చూపించింది. 1990లో భారత్‌లో సుమారు 1.5 కోట్ల మంది పురుషులు, 2.1 కోట్ల మంది మహిళలు అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడేవారు. 2021 నాటికి ఈ సంఖ్య మొత్తం 18 కోట్లకు చేరింది. 2050 నాటికి అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడే పురుషుల సంఖ్య 21.8 కోట్లకు, మహిళల సంఖ్య 23.1 కోట్లకు చేరవచ్చని అంచనా. అంటే మొత్తం మీద దాదాపు 45 కోట్ల మంది ఈ సమస్య బారిన పడే ప్రమాదం ఉంది. ఇది భారత జనాభాలో దాదాపు మూడో వంతుకు సమానం. ఈ విషయంలో భారత్ కంటే ఎక్కువ సంఖ్య చైనాలో నమోదయ్యే అవకాశం ఉందని అంచనాలు సూచిస్తున్నాయి. భారత్‌లో ఊబకాయం పెరుగుదలలో అత్యంత ఆందోళనకరమైన మార్పు చిన్నారులు, కౌమారదశలోని పిల్లల్లో కనిపిస్తోంది. ఎన్‌సీడీ-ఆర్ఐఎస్‌సీ గణాంకాల ప్రకారం, ఐదు నుంచి 19 ఏళ్ల వయసున్న ఊబకాయంతో బాధపడే భారతీయ పిల్లలు, కౌమారదశ యువత సంఖ్య 1990లో 4 లక్షలుగా ఉండగా, 2022 నాటికి 1.25 కోట్లకు పెరిగింది. వీరిలో 73 లక్షల మంది బాలురు, 52 లక్షల మంది బాలికలు ఉన్నారు.

యువతే అధికం..



ఐహెచ్ఎంఈ గణాంకాలు కూడా ఇదే పరిస్థితిని వెల్లడిస్తున్నాయి. ఐదు నుంచి 14 ఏళ్ల వయసున్న భారతీయ పిల్లల్లో అధిక బరువు, ఊబకాయం సమస్య 1990లో సుమారు కోటి మందికి ఉండగా, 2021 నాటికి 2.5 కోట్లకు చేరింది. ఈ విషయంలో ప్రపంచంలో చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉంది. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, 2021లో అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్న యువత సంఖ్య భారత్‌లో ప్రపంచంలోని మరే ఇతర దేశంలోనూ లేనంతగా నమోదైంది. ఈ విషయంలో చైనా, అమెరికాలను భారత్ అధిగమించింది. 2050 నాటికి 15 నుంచి 24 ఏళ్ల వయసున్న యువతలో ఊబకాయం, అధిక బరువు సమస్యతో బాధపడే వారి సంఖ్య ప్రపంచంలోనే అత్యధికంగా భారత్‌లో ఉంటుందని అంచనా. వీరిలో 2.2 కోట్లకు పైగా యువకులు, దాదాపు 1.7 కోట్ల మంది యువతులు ఉంటారని అంచనాలు చెబుతున్నాయి. ఇది గర్వించదగిన విషయం కాదు. అదే సమయంలో, ఈ వాస్తవాన్ని విస్మరిస్తే మనకే తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉంటుంది.

చర్యలు అవసరం..

కొత్త లాన్సెట్ కమిషన్ మాత్రం మరిన్ని చర్యలు అవసరమని సూచించింది. ఇలాంటి ప్రపంచ ఆరోగ్య ముప్పులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే ఆరోగ్య వ్యవస్థలను ప్రభుత్వాలు నిర్మించాలని, ఆవిష్కరణలపై భారీగా పెట్టుబడులు పెట్టాలని కోరింది. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య ప్రమాదాలను నిరంతరం పర్యవేక్షించే శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించింది. ఊబకాయం చికిత్సకు ఉపయోగించే కొత్త ఔషధాల ధరలను తగ్గించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యాలను ప్రోత్సహించాలని కమిషన్ సూచించింది. భారత్‌లోని జనరిక్ ఔషధ పరిశ్రమ కొత్త నోటి ద్వారా తీసుకునే జీఎల్‌పీ-1 తరహా ఔషధాల తయారీలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని పేర్కొంది.

ఔషధాలతో పూర్తిగా తగ్గించలేం..

అయితే, ఔషధాలతోనే ఊబకాయం సమస్యను పూర్తిగా పరిష్కరించలేమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బేరియాట్రిక్ శస్త్రచికిత్సను ఒక చికిత్సా మార్గంగా పరిగణిస్తున్నప్పటికీ, దాని ప్రమాదాలపై ఉన్న ఆందోళనల కారణంగా అర్హులైన వారిలో ఒక శాతం కంటే తక్కువ మంది మాత్రమే ఈ చికిత్స పొందుతున్నారని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ శస్త్రచికిత్సను అత్యంత ప్రమాదకరమైనదిగా పరిగణించడానికి సరైన వైద్య ఆధారాలు లేవనే అభిప్రాయాన్నీ ప్రస్తావిస్తున్నారు. భారతీయులు తీసుకునే ఆహారంలో మార్పులు చేయడం, శారీరక శ్రమను పెంచడం, వ్యాధి ముప్పును ముందుగానే గుర్తించడం వంటి చర్యలు చేపట్టకపోతే 2050 నాటికి అంచనా వేసిన గణాంకాలు వాస్తవంగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికే అనేక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్న భారత వైద్య వ్యవస్థకు ఇంతటి భారాన్ని భరించడం కష్టతరంగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## బెండకాయ జిగురు మంచిదేనా? జీర్ణక్రియ, కొలెస్ట్రాల్‌పై కీలక విషయాలు!

వెబ్ డెస్క్, బతుకమ్మ: భారతీయ వంటగదుల్లో బెండకాయకు ప్రత్యేక స్థానం ఉంది. బెండకాయ వేపుడు నుంచి కూరల వరకు అనేక రకాలుగా దీనిని వండుకుని తింటారు. రుచితోపాటు వివిధ వంటకాల్లో ఉపయోగించుకునే వీలుండడంతో చాలామంది బెండకాయను ఇష్టపడతారు. అయితే, బెండకాయలో ఉండే జిగురు స్వభావం కొందరికి నచ్చదు. ఆ జిగురును తొలగించేందుకు ప్రయత్నిస్తుంటారు. కానీ, అదే జిగురు ఆరోగ్యానికి కొన్ని ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. బెండకాయలో నీటితో కలిసినప్పుడు జెల్ తరహా పదార్థంగా మారే కరిగే పీచు పదార్థం ఉంటుంది. దీనిని మ్యూసిలేజ్ అంటారు. బెండకాయ జిగురుగా ఉండడానికి ఇదే కారణం. ఈ రకమైన పీచు పదార్థం జీర్ణక్రియకు, ప్రేగుల కదలికలు సక్రమంగా సాగడానికి సహాయపడుతుంది. అలాగే పేగుల్లోని సూక్ష్మజీవుల ఆరోగ్యాన్ని కాపాడడంలో, కొలెస్ట్రాల్ నియంత్రణలోనూ కీలకపాత్ర పోషించే అవకాశం ఉంది. అందువల్ల బెండకాయ కేవలం సాధారణ కూరగాయ మాత్రమే కాదు.. ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా ఉపయోగపడుతుంది.

### జీర్ణక్రియ, కొలెస్ట్రాల్ నిర్వహణకు దోహదం..

ఎయిమ్స్, హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయాల్లో శిక్షణ పొందిన గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి బెండకాయలోని జిగురు వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్టును పంచుకున్నారు. బెండకాయ జిగురు జీర్ణక్రియకు, కొలెస్ట్రాల్ నిర్వహణకు ఏ విధంగా తోడ్ప డుతుందో ఆయన వివరించారు. డాక్టర్ సౌరభ్ సేథి వివరాల ప్రకారం, బెండకాయలోని మ్యూసిలేజ్‌లో కరిగే పీచు పదార్థం ఉంటుంది. ఇది జీర్ణక్రియ సక్రమంగా సాగడానికి, ప్రేగుల కదలికలు క్రమబద్ధంగా ఉండ డానికి సహాయపడుతుంది. పీచు పదార్థం మలానికి తగిన పరిమాణాన్ని అందించి, జీర్ణవ్యవస్థలో అది ముందుకు కదలడానికి తోడ్పడుతుంది. తగినంత పీచు పదార్థం తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్యను నివారించ డంలోనూ ప్రయోజనం ఉంటుంది. మన జీర్ణవ్యవస్థలో నివసించే వివిధ రకాల సూక్ష్మజీవుల సముదాయాన్ని గట్ మైక్రోబయోమ్ అంటారు. వీటిలో కొన్ని సూక్ష్మజీవులు ఆహారం ద్వారా లభించే పీచు పదార్థాన్ని వినియో గించుకుంటాయి. అందువల్ల పీచు పదార్థం సమృద్ధిగా ఉండే బెండకాయ వంటి ఆహారాలను సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవడం పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

### అధ్యయనాల్లో ఆసక్తికర విషయాలు..

బెండకాయకు సంబంధించి ప్రయోగశాలల్లో, జంతువులపై నిర్వహించిన కొన్ని అధ్యయనాల్లో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయని డాక్టర్ సేథి పేర్కొన్నారు. ఈ అధ్యయనాల ప్రకారం, బెండకాయలోని పదార్థాలు పిత్త ఆమ్లాలను బంధించి, వాటిని మలం ద్వారా శరీరం నుంచి బయటకు పంపించడంలో సహాయపడతాయి. పిత్త ఆమ్లాలను కాలేయం కొలెస్ట్రాల్‌ను ఉపయోగించి తయారు చేస్తుంది. ఇవి శరీరంలో కొవ్వుల జీర్ణక్రియకు అవసరం. పిత్త ఆమ్లాలు ఎక్కువగా శరీరం నుంచి బయటకు వెళ్లినప్పుడు, వాటి స్థానంలో కొత్త పిత్త ఆమ్లాలను తయారు చేయడానికి కాలేయం మరింత కొలెస్ట్రాల్‌ను వినియోగించుకుంటుంది. కరిగే పీచు పదార్థం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడే మార్గాల్లో ఇదొకటి. అయితే, ఈ అధ్యయనాల ఆధారంగా బెండకాయ తినడం వల్ల కచ్చితంగా కొలెస్ట్రాల్ తగ్గుతుందని చెప్పలేం. మనుషుల్లో బెండకాయ తీసుకోవడం వల్ల కలిగే ప్రభావాలను స్పష్టంగా తెలుసుకోవడానికి మరిన్ని పరిశోధనలు అవసరం.

### జిగురే కీలకం..

బెండకాయలోని జిగురు కారణంగా చాలామంది ఈ కూరగాయకు దూరంగా ఉంటారు. కానీ, ఆ జిగురే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలకు సంబంధం కలిగి ఉంటుందని నిపుణులు వివరిస్తున్నారు. కాబట్టి జిగురు ఉందనే కారణంతో బెండకాయను పూర్తిగా పక్కన పెట్టకుండా, రోజువారీ ఆహారంలో భాగంగా చేర్చుకోవచ్చు. బెండకాయను మసాలాలతో వేయించి తినవచ్చు. సాధారణ కూరగా వండుకోవచ్చు లేదా వివిధ రకాల కూరల్లో చేర్చుకోవచ్చు. సమతుల్య ఆహారంలో భాగంగా బెండకాయను తీసుకోవడం ద్వారా దానిలోని పీచు పదార్థం ప్రయోజనాలను పొందవచ్చు.